
# నా డైరీలోని కొన్ని పేజీలు

బి.ఆర్.కె.వి. భాస్కరరావు




**డిసెంబరు 1, 1970 : నాన్నగారు ఈ డైరీ నాకు ఇచ్చి "ఈ రోజుతో నీకు పదేళ్ళు నిండాయి. ఇకనుంచి నీ మనసు లోని భావాల్ని స్నేహితుల్తోకానీ, నాతో కానీ, మీ మమ్మీతోకానీ చెప్పకు. ఈ డైరీలో రాసుకో" అనేసరికి నాకు కొండె క్కినంత ఆనందమయ్యింది.** అదే సమ యంలో అగాధంలోకి జారిపోతున్నట్లనిపిం చింది. ఎందుకంటే అమ్మా, నాన్న నా నుంచి దూరమవుతున్నట్లునిపించింది. వారి దగ్గర నా చనువు తగ్గిపోతోందా? ఆలోచించేసరికి దుః ఖం పొర్లుకొచ్చింది.

**డిసెంబరు 8, 1970 :** ఈ వారం రోజుల్లో పెద్దగా మార్పు లేదు. నా మనసులో ఏది అనిపిస్తే దాన్ని డైరీలో రాయడం మొదలు పెట్టాను. కొత్త స్నేహితుని రూపంలో డైరీ నా ఎదలోని మాటల్ని తనలో నిక్షిప్తం చేసుకోవ దంతో నా మనస్సు నిత్యం తేలికగా, ఆహ్లాదక రంగా ఉంటోంది. ఓ రోజు నాన్నగార్కి నా డైరీని చూపించాను. దాన్ని ఆయన చూడకుం డానే మూసేస్తూ "దీన్ని నువ్వు తప్ప ఇంకె వ్వరూ చదవకూడదు నాన్నా" అంటూ నా చేతి కిచ్చేశారు. అంతలో ప్రధానమంత్రి వచ్చారన్న పిలుపుతో నాన్నగారు సమావేశపు హోటల్‌కి వెళ్ళారు.

**డిసెంబరు 13, 1970:** ఎందుకో నాన్న గారు ఈరోజు చాలా అసహనంగా ఉన్నారు. మమ్మీ కూడా ఇంచుమించు అలాగే ఉంది. నానమ్మ అయితే మరీను. రుసరుసలాడి పోతోంది. నాన్నగారు దర్బారు హాల్లోకి గన్ తీసుకుని వెళ్ళారు. ఎవరినో శిక్షించడానికి అయి వుంటుంది. ఎందుకంటే ప్రభుత్వం రాజ రిక వ్యవస్థను రద్దుచేసి భరణం పంపిస్తున్నా మా కోటలోని శిక్షలకు ప్రభుత్వం అభ్యంతరం చెప్పదు. కోటలో ఏదైనా తప్పు జరిగితే నాన్న గారు లేక రాజమాత అయిన నానమ్మ శిక్షలు వేస్తుంటారు.

నాన్నగారితో పాటుగా నేనూ వెళ్ళాను. అక్కడ కారు డ్రైవరు రంగారావు ఓ స్తంభానికి కట్టబడి ఉన్నాడు.

విచిత్రంగా ఏనాడూ రాని అమ్మ కూడా నానమ్మతో పాటుగా అక్కడకు వచ్చింది. కానీ నిబంధనల ప్రకారం తెర వెనుకగా నిలబడి వుంది. నాన్నగారి పక్కన కూర్చున్న నేను ఆయన ముఖంలోని కోపం గమనించక పోలేదు. అమ్మ ముఖంలో ఆందోళన ప్రస్ఫు టంగా కనిపిస్తోంది.

దివాన్జీ లేచి "రంగారావు అనబడే ఈ కారు డ్రైవరు తన అంతస్తును మరచి అతిగా ప్రవర్తించి రాచరికపు వ్యవస్థకు విరుద్ధంగా నడవడంవల్ల కోట ఆచారం ప్రకారం అతనికి మరణశిక్ష విధించడమైనది" అని చదివి తన చేతిలోని పత్రాలను నాన్నగారికి ఇచ్చాడు. నాన్నగారు వాటిని తీసుకుని తన చేతిలోని గన్‌ను దివాన్జీకు ఇచ్చారు. రంగారావు ఏడు స్తున్నా పట్టించుకోకుండా భటులు అతణ్ణి బయ టకు ఈడ్చుకుపోయారు. తర్వాత ఏం జరి గిందో నాకు తెలియదు.

**డిసెంబరు 15, 1970:** నేను ఉదయం హాల్లోకి వచ్చేసరికి లాయరుగారు కూర్చుని ఉన్నారు. నాన్నగారు లాయరు ప్రక్కనే కూర్చు న్నారు. అమ్మ నాన్నగారి వెనుకనే నిల్చుని ఉంది. కళ్ళు ఉబ్బి ఉన్నాయి.

నానమ్మ వేరే సోఫాలో కూర్చుని ఉంది.

రాచరికపు నిబంధనల ప్రకారం నేనక్కడకు వెళ్ళకూడదు. వెంటనే నేను వెనక్కి వచ్చి ఓ స్తంభం మాటున ఉండి వారి సంభాషణ విన్నాను.

"మరోసారి ఆలోచించండమ్మా. ఇలా చేస్తే

రాచరికపు మర్యాదలు మంటకలిసిపోతాయి."

"చూడండి లాయరుగారూ, మీరు చెప్పింది సబబే. కానీ మా అబ్బాయి బయట తలెత్తు కోలేకపోతున్నాడు. ప్రతి ఒక్కరూ మా కోడలి గురించే చెప్పుకోవడం మేం వింటున్నాం.

మా రాచరికపు అమ్మాయిని కాకుండా ప్రేమా, దోమా అంటూ ఈ మిడిల్ క్లాసు దాన్ని చేసుకుని మా అబ్బాయి ఏనాడో పరువు తీశాడు. ఇప్పుడు కొత్తగా పోయేదేముంది?" అని నానమ్మ అరచినట్టుగానే చెప్పింది.

దాంతో అమ్మ వెంటనే "ఊర్కోండి అత్తగారూ! మీ పరువు కేవలం నావల్లే పోలేదు. మీ అబ్బాయికి నాతో పెళ్ళి కాక మునుపే చాలామంది అమ్మాయిలతో అక్రమ సంబంధాలున్నాయి. వాటిని గురించి చెప్పకుండా నేను డ్రైవర్ రంగారావుతో కాస్తంత చనువుగా మాట్లాడినందుకు మీ పరువు పోయిందని మండిపడుతున్నారు. నాతో మాట్లాడిన పాపానికి అతణ్ణి నిర్ధాక్షణ్యంగా చంపేశారు. అంతటితో ఆగక నాకు విడాకులు ఇప్పిస్తున్నారు. ఇదేనా మీ మర్యాద. నాకూ ఇటువంటి బ్రతుకు మీద విరక్తి కలిగింది. రెడీగానే ఉన్నాను. విడాకులు ఇప్పించండి" అనేసరికి ముచ్చెమటలు పోశాయి నాకు. మెదడంతా మొద్దుబారిపోయింది. భూమి రెండుగా చీలిపోయి మధ్యలో నేను కూరుకుపోతున్నట్లనిపించింది. వారి మాటల మధ్యలో కనీసం నా ప్రస్తావన రాకపోయేసరికి ఆశ్చర్యమేసింది. వెంటనే నా గదిలోకి వెళ్ళి అలాగే పరుండిపోయాను.

**డిసెంబరు 20, 1970:** ఈ నాలుగు రోజుల్లో మా ఇంట్లో చాలా గొడవలు అయ్యాయి. అమ్మ, నాన్న మాట్లాడుకోవడం లేదు. నా పరిస్థితి అయితే మరీను. నన్ను పట్టించుకునే నాధుడే కరువయ్యాడు. నానమ్మ అయితే లేచింది మొదలు పడుకునే వరకు మధ్య తరగతి మనుషులు, మధ్య తరగతి బుద్ధులు అంటూ అమ్మను శాపనార్థాలు పెడ్తానే ఉంటోంది. కాన్వెంట్‌కు వెళ్ళడం మానేశాను. చిన్నప్పటి నుంచి నన్ను ఎత్తుకు మోసిన నారాయణే నాకు అమ్మా, నాన్న అయ్యాడు. అమ్మ మధ్య మధ్యలో నన్ను దగ్గరకు తీసుకున్నా ఆ స్పర్శలో మునుపటి లాలిత్యం లేదు. యాంత్రికంగా ఉంది. ప్రేమ కరువైంది.



**చెన్నైలోని అన్నానగర్‌లో ఫెర్న్స్ అండ్ పెటల్స్ వారి నూతన పువ్వుల షోరూమ్ 'బ్లాసమ్స్' ప్రారంభోత్సవం ఘనంగా జరిగింది. ఈ నూతన షోరూమ్‌ను కుమారి నీనారెడ్డి (ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ - సవేరా హోటల్స్ (ప్రైవేట్ లిమిటెడ్) రిబ్బన్ కత్తిరించి ఆవిష్కరించగా, శ్రీమతి కేసర్‌కుంభట్ (కె-లైట్స్ ఇండస్ట్రీస్) జ్యోతి ప్రజ్వలన చేసారు. ప్రారంభోత్సవంలో పాల్గొన్న (ఎడమ నుంచి కుడికి) శ్రీమతి కేసర్ కుంభట్ (కె-లైట్ ఇండస్ట్రీస్), శ్రీమతి వాసంతి, శ్రీ ప్రశాంత్ ముదలియార్ (జనరల్ మేనేజర్ ఫెర్న్స్ అండ్ పెటల్స్, న్యూఢిల్లీ), శ్రీమతి హేమమాలిని, శ్రీమతి అంబికా విశ్వనాథ్ (అన్నానగర్‌లో ఉన్న ఫెర్న్స్ అండ్ పెటల్స్ వారి నూతన పూల షోరూమ్ బ్లాసమ్స్ నిర్వాహకులు) కుమారి నీనారెడ్డి (ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ - సవేరా హోటల్స్ (ప్రైవేట్ లిమిటెడ్)**

**డిసెంబరు 26, 1970:** ఈ రోజు కోటలోని పనివారందరి ముఖాల్లోనూ విషాదం అలుముకుంది. చాలా రోజుల తర్వాత అమ్మ ఇదివరకటిలాగానే నా పనులన్నీ చేసింది. కానీ చేస్తున్నంతసేపూ ఉబికి వస్తున్న కన్నీటిని దాచుకోలేకపోయింది. ఎందుకో తెలియదుకానీ అమ్మను ఆ పరిస్థితిలో చూసేసరికి నాకూ ఏడుపు వచ్చింది. అమ్మ ఓదార్చింది.

**డిసెంబరు 31, 1970:** ఈ నాలుగు రోజులూ అమ్మ ఇదివరకటిలాగానే నా పనులన్నీ స్వయంగా చేసిపెట్టింది. కానీ కన్నీళ్ళు మాత్రం ఆగడం లేదు. నాన్నగారు తనలోని బాధను పైకి కనిపించనీయకుండా ప్రయత్నిస్తున్నారు. నన్ను గతంలోవలె దగ్గరకు తీసుకోలేకపోతున్నారు. నానమ్మ అయితే నన్ను శత్రువులా చూస్తోంది. అమ్మ ఏం తప్పు చేసిందో నాకు తెలియదు. నన్ను మాత్రం దూరంగా ఉంచడంలో వారికి కలిగే ప్రయోజనం కనిపించడం లేదు.

సరిగ్గా ఉదయం పది గంటలయ్యేసరికి అమ్మ నన్ను తీసుకుని బయల్దేరింది. నాన్నగారు కూడా బయల్దేరారు. ఎప్పుడూ ఒకే కారులో వెళ్ళే అమ్మ, నాన్న ఎందుకో చెరో కారులో వెళ్ళారు.

అమ్మ నేను కలిసి కోర్టుకు వెళ్ళాం. అప్పటికే నాన్నగారు వచ్చి ఉన్నారు. నన్ను, అమ్మను అక్కడున్న ప్రజలు చాలా వింతగా చూశారు.

నన్ను విజిటర్స్ గ్యాలరీలో నానమ్మ ప్రక్కన కూర్చోబెట్టి వెళ్ళి అమ్మ ఓ బోనులో నిల్చుంది. నాన్నగారు ఎదురుగా వేరో బోనులో నిల్చుని ఉన్నారు. నాకు దుఃఖం ఆగలేదు. ఏం జరుగుతుందో అని ఆతృతగా చూశాను.

ముందుగా ఓ లాయర్ లేచి "మిస్టర్ జస్టిస్, నరేంద్రకుమార్ రాజా అనే నా క్లయింట్ తన భార్య అయిన శ్రీమతి వసుంధరా దేవి ప్రవర్తన సరిగా లేదని, ఆమె ఆ ఇంటి కారు డ్రైవర్‌తో అక్రమ సంబంధం

పెట్టుకుందని కావున నా క్లయింట్ మనస్తాపం చెందుతూ అటువంటి నీచ స్త్రీ నుంచి విడాకులు ఇప్పించవల్సిందిగా కోరుతున్నాడు" అంటూ కోటు సవరించుకుని కూర్చున్నాడు.

అమ్మ తల వంచుకుని ఉంది. నాకు ఏడుపు పొరలి పొరలి వస్తోంది. నానమ్మ ముఖంలో సంతోష రేఖలు కనిపిస్తున్నాయి.



ఈ లోగా ఇంకో లాయరు లేచి "యువరానర్ నా క్లయింట్ అయిన శ్రీమతి వసుంధరాదేవి తన భర్త అయిన శ్రీ రాజాగారి ప్రవర్తన గురించి. పెళ్ళయిన తర్వాతకానీ తెలుసుకోలేకపోయింది. పెళ్ళికి ముందు అనేకమంది స్త్రీలతో అక్రమ సంబంధాలు కొనసాగించిన శ్రీ రాజాగారు పెళ్ళి అయిన తర్వాత కూడా మారలేదు. స్త్రీకి గల సహజసిద్ధమైన ఓర్పువల్లనూ, రాచరిక మర్యాదల వల్లనూ నా క్లయింట్ ఇన్నాళ్ళూ మౌనం వహించింది. కానీ పరిస్థితి మరింత విషమించడంతో నా క్లయింట్ తన భర్త అయిన శ్రీ రాజాగార్ని నిలదీసింది. దాంతో ఏం చేయాలో తోచని శ్రీ రాజాగారు నా క్లయింట్‌పై అక్రమ సంబంధ ఆరోపణ చేస్తూ విడాకుల కోసం కోర్టుకెక్కారు. డ్రైవర్‌తో మాట్లాడి, అతని క్షేమసమాచారాలు కనుక్కుంటేనే తప్పుగా భావించే శ్రీ రాజాగారు ముందు ముందు ఇంకేమి అక్రమ సంబంధాలు అంటగడ్తారో నన్న భయంతో నా క్లయింట్ కూడా విడాకులు పొందడానికి సుముఖత వ్యక్తం చేసింది. కనుక అటువంటి అనుమానపు భర్త నుంచి నా క్లయింట్‌కు విడాకులు మంజూరు చేయవలసిందిగా కోరుతున్నాను" అంటూ అమ్మ వైపు ఓసారి చూసి కూర్చున్నాడు.

'నేనెవర్ని? వాళ్ళకు నాకు గల సంబంధం ఏమిటి? నా గురించి పట్టించుకోరేం?" ఇలాంటి ప్రశ్నలతో సతమతమౌతున్న నన్ను తీసుకువెళ్ళి జడ్జిగారి ముందు నిలబెట్టారు.

"బాబూ! అమ్మ, నాన్న విడిపోతున్నారు. తిరిగి వాళ్ళిద్దరూ కలవరు. కనుక నువ్వు ఎవరో ఒకరిదగ్గర ఉండాలి. వాళ్ళిద్దర్లో నీకెవరు ఇష్టమో చెప్పు వారి దగ్గర ఉందువుగానీ" అని జడ్జిగారు నన్ను అడిగేసరికి ఏం చెప్పాలో తెలియలేదు.

మౌనంగా నిలబడి ఉన్నాను. ఆ నిశ్శబ్దాన్ని భంగపరుస్తూ కోర్టు గడియారం ఐదు గంటలు కొట్టేసరికి తీర్పు రేపటికి వాయిదా వేశారు జడ్జీగారు.

## వెంకటేష్, పవన్ కల్యాణ్‌లు హీరోలుగా చిత్రం!

మల్టీస్టారర్ చిత్రాలు మళ్ళీ రాబోతున్నాయి. చిన్నా చితకా హీరోల కలయికలో అడపా దడపా సినిమాలు వస్తున్నా, పెద్ద హీరోలు మాత్రం ఇందుకు సిద్ధంగా లేరు. నాగార్జున మాత్రం మొదటి నుంచీ ఇందుకు ఓ.కే. చెబుతూనే ఉన్నారు. అయినా వినే నాయకుడేదీ! కానీ పవన్, వెంకటేష్‌ల నిర్ణయం పట్ల పరిశ్రమ హర్షం వెలి బుచ్చుతోంది. సురేష్‌ప్రొడక్షన్ సంస్థ ఈ చిత్రాన్ని నిర్మించబోతున్నట్లు తెలుస్తోంది. పవన్‌కల్యాణ్ పోలీస్ అధికారిగా, వెంకటేష్ రౌడీగా నటించబోతున్నట్లు భోగట్టా!

రాత్రంతా నిద్రపట్టలేదు నాకు. చాలా మంది నిద్రపోయి ఉండరు. కారణం తెల్లారితే కొత్త సంవత్సరం. కొత్త కొత్త ఆశలతో నూతన సంవత్సర వేడుకలు జరుపుకోవాలనే ఉబలాటంతో చాలామంది మేల్కొనే ఉంటారు. నా సమాధానంపైనే నా నూతన సంవత్సరం ఆధారపడి ఉంది. కొత్త సంవత్సరాన్ని దుఃఖం చేసుకోవాలన్నా, ఆనందంగా గడపాలన్నా నా చేతిలోనే ఉంది. చాలాసేపు ఆలోచించాను. చివరకు ఓ నిర్ణయానికి వచ్చి అలాగే నిద్రలోకి జారిపోయాను.

**జనవరి 1, 1971:** ఉదయం పదయ్యేసరికి కోర్టు హాలులో నిన్నటి పొజిషన్లోనే ఉన్నాను.

జడ్జీగారు "బాబూ! నువ్వెక్కడ ఉండాలో నిర్ణయించుకున్నావా?" అని అడిగారు.

హాలంతా పిన్‌డ్రాప్ సైలెంట్.

"జడ్జీ అంకుల్! నన్ను ఉరి తీసి చంపేయండి. ఎందుకంటే అమ్మకూ, నాన్నకూ విడాకులు మంజూరు కావడానికి నేనే కదా అడ్డం. వాళ్ళకు బిడ్డగా పుట్టిన నన్ను గురించి ఆలోచించకుండా కోర్టుకెక్కి విడాకులు కోరుతున్నవారికి నేను ఉండినా, పోయినా ఒక్కటే. నన్ను చంపి వారి దారికి అడ్డు తొలగించండి అంకుల్" అంటూ ఏడుస్తూ కూర్చుండిపోయాను.

దాంతో జడ్జీగారు కరిగిపోయి "ఆ చిన్నారి మానసిక క్షోభను కోర్టు గుర్తించింది. అతని మనసు గాయాన్ని కోర్టు గమనించింది. భార్యాభర్తలు విడిపోవచ్చు కానీ, తల్లిదండ్రులు విడిపోకూడదని ఆ బాలుడు స్పష్టంగా తెలియచేశాడు. తమ బిడ్డల భవిష్యత్తు గురించి ఆలోచించే తల్లిదండ్రులు ఉన్న ఈ సమాజంలో తమ స్వార్థప్రయోజనాల గురించి, పట్టుదలల గురించి పిల్లల్ని కూడా పట్టించుకోని మీలాంటి తల్లిదండ్రులు కూడా ఉన్నారని మీరు మీ చర్యలద్వారా ప్రజలకు చెప్పారు.

"ఇప్పటికైనా మించిపోయింది లేదు. మీరు మీ బిడ్డ బాధను అర్థం చేసుకుని తిరిగి ఒకటిగా అవ్వండి. కలిసి కాపురం చేసుకోండి. అలా కాని పరిస్థితిలో ఈ కుర్రాడికి ఓటు హక్కు వచ్చేవరకు ఇద్దరూ కలిసి పెంచి ఆ తర్వాత విడిపోవచ్చు. ఇది కోర్టు నిర్ణయం" అని జడ్జిగారు తీర్పుచదివి వినిపించారు.

దాంతో ఒక్క ఉదుటున అమ్మ వచ్చి నన్ను ఎత్తుకుని ముద్దాడింది. నాన్నగారు కూడా దగ్గరకు వచ్చి ఆప్యాయంగా నా నుదుటను చుంబించారు. నా ఆనందానికి అవధులు లేవు.

ఇదివరకటిలాగానే మా కోటలో నూతన సంవత్సర వేడుకలు జరిగాయి. ❋